పరిచయం మరియు అవలోకనం

కొన్ని దశాబ్దాల కాలంగా భారతదేశం రక్తహీనత అనే సవాలును ఎదుర్కొంటుంది. ఇటీవలి జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 ప్రకారం 22 రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలలో రక్తహీనత వ్యాప్తి పెరిగింది. ఈ 22 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలలోని 18 రాష్ట్రాలలో ఈ రక్తహీనత 6-59 నెలల వయస్సు కలిగిన పిల్లల్లో 1-32.7% వరకు పెరిగినట్టుగా గమనించడం జరిగింది. 14 రాష్ట్రాలలోని 15-19 సంవత్సరాల కౌమార బాలికల్లో 4 - 24.3% వరకు మరియు 11 రాష్ట్రాలలో గర్భిణీ స్త్రీలలో 4-14.3% వరకు ఈ రక్తహీనత పెరిగినట్టుగా గమనించడం జరిగింది.

అదే విధంగా, జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని గర్భిణీ స్త్రీలు కాని వారు (15-49 సం.), గర్భిణీ స్త్రీలు (15-49 సం.), కౌమార దశ బాలికలు (15-19 సం.), మహిళలు (15-49 సం.) మరియు పిల్లల్లో (5- 59 నెలలు) ఈ రక్తహీనత గత జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే- 4 తో పోలిస్తే పెరిగినట్లుగా గమనించడమైనది.

క్రింది పట్టికలో దానికి సంబంధించిన వివరాలను చూడవచ్చు.

| **సూచిక** | **జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-4** | **జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే – 5** |
|---|---|---|
| 6-59 నెలల వయస్సు రక్తహీనత కలిగిన పిల్లలు (11.0g/dl) | 60.7% | 70% |
| రక్తహీనత కలిగిన గర్భిణీ స్త్రీలు కాని వారు (15-49 సం.) | 56.9% | 57.8% |
| రక్తహీనత కలిగిన గర్భిణీ స్త్రీలు (15-49 సం.) | 48.2% | 53.2% |
| రక్తహీనత కలిగిన మహిళలు (15-49 సం.) | 56.6% | 57.6% |
| రక్తహీనత కలిగిన మహిళలు (15- 19 సం.) | 59.7% | 64.7% |

5వ జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం కేవలం 57.9% మంది గర్భిణీ స్త్రీలు మాత్రమే ఐరన్ మరియు ఫోలిక్ ఆసిడ్ మాత్రలు 100 రోజుల వరకు మరియు 34.4% మంది మాత్రమే 180 రోజుల వరకు వేసుకున్నట్లుగా రిపోర్ట్ చేసారు.

ఈ రక్తహీనత వేర్వేరు వయసుల్లో వేర్వేరు ప్రభావాలు చూపుతుందని మనకు తెలుసు. చిన్న పిల్లల్లో మానసిక మరియు శారీరక ఎదుగుదల, తరచుగా వ్యాధులబారిన పడటం వంటివి. పెద్దల్లో పని చేయు సామర్థ్యం మరియు ఉత్పాదకత తగ్గటం జరుగుతుంది. ఇక గర్భిణీ స్త్రీలల్లో అధికంగా తల్లీబిడ్డల మరణాలు, అత్యధికంగా వ్యాధుల బారిన పడడం, ప్రసవ సమయంలో ఇబ్బందులు, కడుపులో ఉన్న బిడ్డ ఎదుగుదల లోపం, బిడ్డ తక్కువ బరువుతో పుట్టటం వంటి ఇబ్బందులు కలుగుతాయి.

2023 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యూనిసెఫ్ హైదరాబాద్ కార్యాలయం మరియు ఇతర భాగస్వాముల సహకారంతో రాష్ట్రంలో నివారించే ప్రసూతి మరణాల అంతానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. ఈ ప్రణాళికలో భాగంగా రాష్ట్రంలో అధిక ప్రమాదకరమైన గర్భాలను గుర్తించి, తగిన చికిత్స నిర్వాహణ పొందుపరచడమైనది. గర్భిణీ స్త్రీలలో రక్తహీనత నిర్ధారణ మరియు చికిత్స కూడా అధిక ప్రమాదకర గర్భముల నిర్వహణలో భాగం. గర్భిణీ స్త్రీలలో రక్తహీనతను పరిష్కరించడానికి నిర్దిష్ట విధానాలు క్రింద వివరించబడ్డాయి.

1. గర్భిణీ స్త్రీలలో రక్తహీనత నివారణ మరియు చికిత్స కోసం ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను పంపిణీ చేయడం (IFA-DOTS):

రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రతి గర్భిణీ స్త్రీని ప్రత్యక్షంగా పరిశీలించే పద్ధతి ద్వారా ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలని అందిస్తోంది. గృహ సందర్శన ద్వారా గర్భిణీ స్త్రీకి ఇవ్వబడిన మాత్రలను వినియోగిస్తున్నట్లు నిర్ధారించడం ఆశ కార్యకర్త బాధ్యత. ఇందులో భాగంగా 180 సంఖ్యల

చుక్కలతో ఉన్న తల్లీ బిడ్డల చిత్రం, మాతా శిశు సంరక్షణ (MCP) కార్డ్ లో మరియు అదే చిత్రం ఆశా బుక్లెట్ ఆశ కార్యకర్తలకు అందించబడింది.

గర్భిణీ స్త్రీలు IFA మాత్రలు వేసుకునేది, రోజు ఆ కార్డులోని నిర్దిష్ట సంఖ్యను నింపుతున్నారో లేదో ఆశా కార్యకర్త ప్రతి పది రోజులకి గృహ సందర్శన ద్వారా నిర్ధారించుకోవాలి. అదే విధంగా ఆశా కార్యకర్త కూడా గర్భిణీ స్త్రీ IFA మాత్రలను వేసుకున్నన్ని మాత్రాలకి ప్రతి పది రోజుల గృహ సందర్శన ద్వారా చుక్కలను ఆశా బుక్లెట్ లో కలుపుతుంది. అలాగే ప్రసవానంతర కాలంలో కూడా తల్లి మరియు ఆశా కార్యకర్తలు తల్లీబిడ్డల చుక్కల చిత్రాన్ని వేసుకున్న మాత్రల సంఖ్య ఆధారంగా కలపాలి. తల్లి మరియు బిడ్డ మెరుగైన ఆరోగ్యాన్ని పొందడానికి గర్భిణీ స్త్రీలు IFA మాత్రలను వేసుకునేలా చూడటం ఈ వ్యూహం యొక్క ముఖ్యోద్దేశం

2. రక్తహీనత పర్యవేక్షణ:

అన్ని రకాల రక్తహీనతలకు (తేలిక, మద్యస్థ మరియు తీవ్రమైన) సంబంధించిన జాబితాను, తల్లీ బిడ్డ ఆరోగ్య సూచికలు చూడడానికి రాష్ట్ర వెబ్ పోర్టల్, మాతృ పోషణ కిట్ ఆన్ లైన్ లో అనీమియా ట్రాకర్ ద్వారా అందుబాటులో ఉంది. ఈ జాబితాను వివిధ దశల వారీగా ప్రతి ప్రజారోగ్య కేంద్రము మరియు ఉప కేంద్రములలో ఆరోగ్య కార్యకర్తలందరూ చూడవచ్చు.

3. రక్తహీనత కోసం SBCC వ్యూహం:

యూనిసెఫ్ హైదరాబాద్ కార్యాలయం వారి భాగస్వామ్యంతో 2023లో ప్రచార వ్యూహాన్ని ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా రక్తహీనత నివారణకు సంబంధించి కీలకమైన భాగస్వాములను కలిగి ఉంటుంది. రాష్ట్ర స్థాయి నుండి ప్రజారోగ్య కేంద్రాల వరకు వివిధ స్థాయిలలో వివిధ ప్రచారక సాధనాలను ఉపయోగిస్తూ రక్తహీనత నివారణపై సందేశం అత్యవసర సమూహాలకు చేరేలా చూస్తుంది.

4. పై విధానాలను సజావుగా అమలుచేయడానికి,

విభిన్నమైన భాగస్వాములను అనగా కార్యక్రమ నిర్వహణాధికారులు, వైద్యాధికారులు, స్టాఫ్ నర్సులు, ANM, కొనుగోలు నిర్వహణాధికారులు, సమాచారాన్ని పొందుపరచేవారు

మరియు ఆశ కార్యకర్తలకు అర్థమవ్వటానికి శిక్షణ సాధనాలను అభివృద్ధి చేయటం జరిగింది. ఇది ఆయా భాగస్వాముల వారి యొక్క పాత్రను సమర్థవంతంగా అర్థం చేసుకోవడానికీ, అవలంబించడానికి సహాయపడుతుంది.

కోవిడ్-19 దృష్ట్యా, శిక్షణా సౌలభ్యం కోసం శిక్షణా సాధన కిట్ ని e-మాడ్యూల్ గా మార్చడం జరిగింది.. ఇందులో పాల్గొనేవారు ఇప్పుడు ఆన్ లైన్ లో వివిధ విభాగాలలో శిక్షణ పొందవచ్చు. శిక్షణ పూర్తయిన తర్వాత కోర్సు సర్టిఫికేట్ ను కూడా పొందవచ్చు. వివిధ స్థాయిలో ఉన్న సర్వీస్ ప్రొవైడర్లు మరియు ప్రోగ్రామ్ మేనేజర్లు రక్తహీనత నివారణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడం కోసం e-శిక్షణ మాడ్యూల్స్ సాధనంగా ఉపయోగించుకుంటారని మేము ఆశిస్తున్నాము.